జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
బుధవారం, 25 ఫిబ్రవరి, 2026

కుండలో నీరు సహజ చల్లదనం

ఆరోగ్యానికి సులభ

దెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): పాతకాలపు నీటి నిల్వ విధానం కుండలో నీరు నిల్వ చేయడం తెలుగు ఇళ్లలో పాతకాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయంగా పెద్దలు చెబుతున్నారు. మట్టి కుండలో పోసిన నీరు సహజంగా చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లు లేని రోజుల్లో ప్రతి ఇంట్లో కుండ తప్పనిసరిగా ఉండేదని గుర్తుచేస్తున్నారు. సహజ చల్లదనం ఎలా వస్తుంది? మట్టి కుండలో చిన్న చిన్న రంధ్రాలు ఉండటం వల్ల నీరు ఆవిరైపోయే ప్రక్రియ ద్వారా చల్లబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది విద్యుత్ అవసరం లేకుండా సహజంగా జరిగే ప్రక్రియ అని పేర్కొంటున్నారు. ఫ్రిజ్ నీటితో పోలిస్తే కుండ నీరు తేలికగా, మృదువుగా అనిపిస్తుందని చెబుతున్నారు. ఆరోగ్య పరంగా ప్రయోజనాలు కుండలోని నీరు ఎక్కువగా చల్లగా ఉండకపోవడం వల్ల గొంతు సమస్యలు తక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. శరీరానికి అనుకూలమైన ఉష్ణోగ్రతలో ఉండటం వల్ల జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. అయితే కుండను శుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని హెచ్చరిస్తున్నారు. పర్యావరణానికి అనుకూలం మట్టి కుండలు పూర్తిగా సహజ పదార్థంతో తయారవడం వల్ల పర్యావరణానికి హానికరం కాదని



నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా కుండలు ఉపయోగించడం మంచి ప్రత్యామ్నాయమని పేర్కొంటున్నారు. కాలం మారినా కుండలో నీరు తాగే అలవాటు ఆరోగ్యానికి, ప్రకృతికి అనుకూలమైన పద్ధతిగా కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సూర్య నమస్కారం శరీరానికి శక్తి

మనసుకు సమతుల్యం

దెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): యోగాలో ప్రముఖ సాధన సూర్య నమస్కారం యోగాలో అత్యంత ప్రాచుర్యం పొందిన సాధనగా గుర్తింపు పొందింది. ఉదయం సూర్యోదయ సమయంలో చేయడం ద్వారా శరీరానికి, మనసుకు ఉల్లాసం కలుగుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. పన్నెండు దశలుగా ఉండే ఈ సాధన శరీరంలోని ప్రధాన భాగాలను చురుకుగా చేస్తుందని పేర్కొంటున్నారు. శారీరక ప్రయోజనాలు విస్తారంగా సూర్య నమస్కారం చేయడం వల్ల కండరాలు బలపడతాయని, శరీరానికి సౌష్టవం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణ మెరుగుపడటంతో గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ, శ్వాసకోశ వ్యవస్థ కూడా చురుకుగా పనిచేస్తాయని సూచిస్తున్నారు. మానసిక ప్రశాంతతకు తోడ్పాటుసూర్య నమస్కారం

శ్వాసాభ్యాసాలతో కలిపి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని యోగా గురువులు చెబుతున్నారు. ఏకాగ్రత పెరగడం, ఆత్మవిశ్వాసం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఉదయం వేళల్లో ఈ సాధన చేయడం రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు దోహదం చేస్తుందని చెబుతున్నారు. నియమిత సాధన అవసరం సూర్య నమస్కారాన్ని ఖాళీ కడుపుతో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రారంభంలో నెమ్మదిగా చేసి, క్రమంగా సంఖ్య పెంచుకోవాలని చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు యోగా గురువు లేదా వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ క్రమంగా సాధన చేస్తే సూర్య నమస్కారం శరీరానికీ, మనసుకీ సమతుల్యాన్ని అందించే సమగ్ర వ్యాయామంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పుచ్చకాయ వేసవిలో సహజ చల్లదనం

ఆరోగ్యానికి తీపి వరం

దెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): వేసవి కాలంలో అధిక డిమాండ్ పుచ్చకాయ వేసవి కాలంలో ఎక్కువగా వినియోగించే పండ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎండ వేడిని తగ్గించేందుకు ప్రజలు ఎక్కువగా పుచ్చకాయను తీసుకుంటారని వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్లలో వేసవి ప్రారంభం నుంచి ఈ పండు విస్తృతంగా లభిస్తుందని పేర్కొంటున్నారు. శరీరానికి చల్లదనం పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీరానికి తక్షణ చల్లదనం కలుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దాహాన్ని తీర్చడంలో ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఎండలో అలసటగా అనిపించినప్పుడు పుచ్చకాయ తినడం ఉపశమనంగా పనిచేస్తుందని సూచిస్తున్నారు.

- పోషక గుణాలు

పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. తక్కువ కేలరీలు ఉండటంతో బరువు నియంత్రణలో ఉన్నవారికి కూడా అనుకూలమని సూచిస్తున్నారు. జాగ్రత్తలు అవసరం పుచ్చకాయను శుభ్రంగా కోసి, తాజాగా తినాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఎక్కువసేపు కోసిన పండును బయట ఉంచకూడదని పేర్కొంటున్నారు. పరిమిత మోతాదులో తీసుకుంటే పుచ్చకాయ వేసవిలో శరీరానికి చల్లదనం, శక్తి అందించే సహజ పండుగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

శాస్త్రీయ దృక్పథం సమాజ

మార్పుకు మూలశక్తి

- పరిశోధనలే అభివృద్ధి ఇంజిన్
- యువతలో అన్వేషణాసక్తి పెంపు అత్యవసరం
- మూఢనమ్మకాలపై విజ్ఞాన విజయం

దెస్క్, ఫిబ్రవరి 24(తరంగాలు ప్రతినిధి): ప్రపంచం వేగంగా మారుతున్న ఈ యుగంలో విజ్ఞాన శాస్త్రం మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు ఊహించలేని సౌకర్యాలు నేడు సాధారణమయ్యాయి. ఈ మార్పుల వెనుక నిలిచింది శాస్త్రీయ ఆలోచన, నిరంతర పరిశోధన, అన్వేషణ. ఈ సత్యాన్ని గుర్తు చేస్తూ జరుపుకునే సందర్భంగా జాతీయ శాస్త్ర దినం నిలుస్తుంది. విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని ఈ దినం పిలుపునిస్తుంది. శాస్త్రీయ దృక్పథం అంటే కేవలం శాస్త్ర విషయాలు చదవడం కాదు. అది ఆలోచనా విధానం. ఏ విషయం జరిగినా "ఎందుకు?", "ఎలా?" అనే ప్రశ్నలు అడగడం. ఆధారాలు, పరిశీలనలు, ప్రయోగాల ద్వారా నిజాన్ని తెలుసుకోవడం. మూఢనమ్మకాల కంటే తార్కికతకు ప్రాధాన్యం ఇవ్వడం. సమాజం పురోగమించాలంటే విమర్శనాత్మక దృక్పథం అవసరం. శాస్త్రీయ ఆలోచన పెరిగితే అపోహలు తగ్గుతాయి. అవగాహన పెరుగుతుంది.దేశ అభివృద్ధిలో పరిశోధనలు కీలక పాత్ర పోషిస్తాయి. ఆరోగ్య రంగంలో కొత్త ఔషధాలు, వ్యవసాయంలో మెరుగైన విత్తనాలు, సమాచార సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు ఇవి పరిశోధనల ఫలితాలు. పరిశోధనలకు పెట్టుబడులు పెరిగితేనే ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయి. ఆవిష్కరణలు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి. ఆర్థిక వృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుంది. యువతలో విజ్ఞానాసక్తి పెంపొందించడం అత్యవసరం. పాఠశాల స్థాయిలోనే ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విజ్ఞాన ప్రదర్శనలు, ప్రయోగశాల అనుభవాలు, పరిశోధన ప్రాజెక్టులు విద్యార్థుల్లో అన్వేషణాసక్తిని పెంచుతాయి. పరీక్షలకే పరిమితమైన చదువు కంటే ప్రశ్నించే స్వభావం ముఖ్యం. ఆలోచించే విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. జాతీయ శాస్త్ర దినం శాస్త్రవేత్తల కృషిని స్మరించుకునే సందర్భం కూడా. వారి అన్వేషణలు సమాజానికి మార్గనిర్దేశం చేశాయి. విజ్ఞానానికి గౌరవం ఇచ్చే సంస్కృతి పెరిగితే దేశం ప్రపంచ వేదికపై నిలబడగలదు. శాస్త్రవేత్తల పరిశోధనలకు ప్రోత్సాహం, సరైన వనరులు అందించడం ప్రభుత్వ బాధ్యత. యువతకు ప్రేరణ కల్పించడం విద్యాసంస్థల బాధ్యత.మూఢనమ్మకాలపై విజ్ఞానం విజయం సాధించాలి. సమాజంలో తప్పుడు ప్రచారాలు, అపోహలు వ్యాపించకుండా శాస్త్రీయ అవగాహన అవసరం. ఆరోగ్య విషయాల్లోనూ, సామాజిక అంశాల్లోనూ శాస్త్రీయ దృక్పథం ఉంటేనే సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. విజ్ఞానం మనిషిని విముక్తి చేస్తుంది. అవగాహనతో కూడిన సమాజం నిర్మాణానికి దోహదపడుతుంది. సాంకేతిక విప్లవం యుగంలో శాస్త్రం కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాదు. అది ప్రతిరోజూ మన జీవితంలో భాగమైంది. విద్యుత్, రవాణా, సమాచార వ్యవస్థలు, వైద్య సేవలు ఇవి శాస్త్ర పురోగతికి నిదర్శనం. ఈ పురోగతి కొనసాగాలంటే పరిశోధనలకు నిరంతర మద్దతు అవసరం. మొత్తంగా జాతీయ శాస్త్ర దినం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది. విజ్ఞానం లేకుండా అభివృద్ధి అసాధ్యం. శాస్త్రీయ దృక్పథం పెరిగితే సమాజం చైతన్యవంతమవుతుంది. యువతలో అన్వేషణాసక్తి పెరిగితే దేశ భవిష్యత్తు ప్రకాశవంతంగా మారుతుంది. విజ్ఞానమే పురోగతికి మార్గం. అదే శాస్త్ర దినోత్సవం సారాంశం. పరిశోధనలు దేశ అభివృద్ధికి బలమైన పునాది. ఆరోగ్యం, వ్యవసాయం, రక్షణ, సమాచార సాంకేతిక రంగాలు ఇవి శాస్త్ర పురోగతిపై ఆధారపడి ఉన్నాయి. పరిశోధనలకు పెట్టుబడులు పెరిగితే కొత్త ఆవిష్కరణలు వెలువడతాయి. అవి ఉపాధి అవకాశాలు, ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి.యువతలో విజ్ఞానాసక్తి పెంపొందించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల నుంచే శాస్త్రంపై ఆసక్తి పెరగాలి. ప్రయోగాలు, విజ్ఞాన ప్రదర్శనలు, పరిశోధన ప్రాజెక్టులు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంచుతాయి. చదువు కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా అన్వేషణ దిశగా సాగాలి. జాతీయ శాస్త్ర దినం శాస్త్రవేత్తల కృషిని స్మరించుకునే సందర్భం కూడా. వారి పరిశోధనలు సమాజానికి ఉపయోగపడే మార్గాలను చూపించాయి. విజ్ఞానానికి గౌరవం ఇచ్చే సంస్కృతి పెరిగితే దేశం బలపడుతుంది.మొత్తంగా జాతీయ శాస్త్ర దినం విజ్ఞానానికి, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని గుర్తు చేసే రోజు. శాస్త్రీయ దృక్పథం పెరిగితే మూఢనమ్మకాలు తగ్గుతాయి. అవగాహన పెరుగుతుంది.

బాధిత కుటుంబానికి 2 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 24, తరంగాలు:కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తులస్య తండాకు చెందిన గుగులోత్ రుక్కీ అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి లో ఉండగా, ఈ విషయం స్థానిక సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్,మాజీ ఎంపీటీసి ధరావత్ రవి నాయక్ లు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,42,500 మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆ చెక్కును మంగళవారం నాడు మాజీ ఎంపీటీసీ ధరవత్ రవి నాయక్ సర్పంచ్ యమున సుమన్ నాయక్, బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు,గుగులోత్ దేవా,శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

25కేవిఎ విద్యుత్ నియంత్రిక చార్జ్ చేసిన ఏఈ పి.శంకర్

జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 24,(తరంగాలు): మండలం లోని తమ్మడపల్లి(జి) గ్రామంలో రైతు చాడ నరేందర్ రెడ్డి వ్యవసాయ భూమి సమీపంలో సబ్ ఇంజనీర్ దేవులపల్లి వరుణ్ తోకలిసి 25కేవిఎ సామర్థ్యం కలిగిన అదనపు విద్యుత్ నియంత్రిక ప్రారంభించిన ఇంచార్జ్ ఎ ఈ శంకర్. ఈసందర్బంగా ఏఈ మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ వినియోగపు విద్యుత్ సరఫరా కోసం ఉన్నతాధికారుల ఆదేశాలతో ఓవర్లోడ్ విద్యుత్ నియంత్రికలపై ద్రుష్టి పెట్టామన్నారు.మంగళవారం తమ్మడపల్లి(జి) గ్రామంలో ప్రారంభించిన 25కేవిఎ నియంత్రిక వల్ల నలుగురు రైతులకు మేలు జరుగుతుందన్నారు.విద్యుత్ వినియోగదారులు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ జి.కుమార్,వి.ప్రభాకర్,గుత్తేదార్ హరీష్,అన్మ్యాండ్ వర్కర్ సాయి,రైతులు పాల్గొన్నారు.

మిట్టపల్లి సర్పంచ్ ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు అందచేత

ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 24,(తరంగాలు): ఇల్లందు మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల, పలు పాఠశాలలకు 20 కుర్చీలను అందచేసిన మిట్టపల్లి సర్పంచ్ నాగార్జున.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటానని. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటాను అని ఆయన తెలిపారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 25 ఫిబ్రవరి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

నెహ్రూ జూపార్క్‌లో హై అలర్ట్

- పులుల ఆవాసాల వద్ద ప్రత్యేక శుభ్రత చర్యలు
- వైరస్ భయంతో వైద్యాధికారుల అప్రమత్తత
- దత్తత కార్యక్రమానికి విశేష స్పందన



హైదరాబాద్, ఫిబ్రవరి 24(తరంగాలు ప్రతినిధి): హైదరాబాద్ మహానగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఇటీవల విదేశీ జూపార్కులో పులులు వైరస్ కారణంగా మృతి చెందిన నేపథ్యంలో జూపార్క్‌లోని అన్ని జంతు ఆవాసాల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో కొవిడ్ వ్యాప్తి సమయంలో అమలు చేసిన ప్రోటోకాల్‌ను మళ్లీ అమల్లోకి తెచ్చారు. ముఖ్యంగా పులుల ఆవాసాల్లో పాత ఇసుకను తొలగించి కొత్త ఇసుక వేయడం, గోడలకు సున్నం పూయడం, గదుల చుట్టూ సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే థాయ్‌లాండ్‌లోని ఓ ప్రైవేటు జూపార్కులో ఇటీవల 72 పులులు మరణించిన ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. నెహ్రూ జూపార్క్ క్యూరేటర్ జె. వసంత ఆదేశాల మేరకు వైద్యాధికారులు పులుల ఆవాసాలు, సందర్శకుల ప్రాంతాల్లో క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తున్నారు. పక్షులకు రోగ నిరోధకత పెంచే ఔషధాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఇక జూపార్క్‌లో త్వరలో మాండ్రిల్ జాతికి చెందిన రెండు మగ నామాల కోతులు సందడి చేయనున్నాయి. జంషెడ్‌పూర్ జూపార్క్‌తో జంతువుల మార్పిడి కార్యక్రమంలో భాగంగా వీటిని తీసుకువచ్చారు. ప్రతిగా ఆఫ్రికన్ జాతికి చెందిన సింహాలను అక్కడికి పంపించారు. జంతు దత్తత కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు 62 మంది కలిసి 89 జంతువులను దత్తత తీసుకున్నారు. దత్తత కాలం ఒక సంవత్సరం పాటు ఉంటుంది. దత్తతదారులకు ఆదాయపు పన్ను చట్టం 80జీ కింద మినహాయింపు, ఉచిత ప్రవేశ టికెట్లు, అతిథి గృహ వసతి వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. ఏనుగు, జిరాఫీ వంటి పెద్ద జంతువుల నిర్వహణకు రోజుకు సుమారు రూ.5000 ఖర్చవుతుండగా, పులి, సింహాలకు రోజుకు రూ.2000 వరకు వ్యయం అవుతోంది. మొసళ్లు, పక్షులు, పాములకు సంవత్సరానికి సుమారు రూ.50,000 వరకు ఖర్చవుతుందని అధికారులు తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జూపార్క్ అధికారులు స్పష్టం చేశారు.

భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు : ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని వెలుగుమట్లలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, క్రూరం,ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా మంత్రి రంగంలోకి దిగి పోలీస్ బలగాలను దుర్వినియోగం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి సన్నిహితులు వాటిని ఆక్రమించుకునేందుకు తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు.బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్టం చేస్తూ, మాజీ శాసనసభ్యుడిగా, మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పక మానరని స్పష్టం చేశారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

దోర్నాల పుర విధుల్లో ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి

ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ తరగతుల నాల్గవరోజులో భాగంగా ఐదుగురు జిల్లా అధ్యక్షులు బృందం వికారాబాద్ ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో పర్యటించి ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి పై గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ,వారి సలహాలు సూచనలు స్వీకరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ఈ కార్యక్రమంలో వీరితో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ కృష్ణ,గుడివాడ,కాకినాడ జిల్లా అధ్యక్షులతో కలిసి పాల్గొన్నారు.

స్వేచ్ఛకు పరిమితి లేకపోతే బాధ్యత ఎక్కడ?

- తప్పుడు ప్రచారం నిమిషాల్లో వ్యాపించే ముప్పు
- ద్వేష సందేశాలు సమాజ ఐక్యతకు సవాల్
- చైతన్యంతో వినియోగమే డిజిటల్ సంస్కృతికి మార్గం

డెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): సాంకేతిక విప్లవం మన సంభాషణ శైలిని పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు వార్తలు చేరడానికి రోజులు పట్టేవి. ఇప్పుడు క్షణాల్లో ప్రపంచమంతా చేరుతున్నాయి. ఈ మార్పుకు ప్రధాన వేదిక సామాజిక మాధ్యమాలు. ఇవి ప్రజాస్వామ్య చర్చలకు, సమాచార మార్పిడికి, సామాజిక చైతన్యానికి శక్తివంతమైన సాధనాలు. అయితే ఈ స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా అవసరం. ఈ అవగాహనను పెంపొందించడానికే ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం జరుపుకుంటారు.సామాజిక మాధ్యమాలు ప్రజలకు గొంతుక ఇచ్చాయి. ప్రతి వ్యక్తి తన అభిప్రాయాన్ని వ్యక్తపరచగల వేదిక లభించింది. ఇది సానుకూల మార్పులకు దోహదపడింది. సామాజిక ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు వేగంగా వ్యాపించాయి. కానీ ఇదే వేదిక తప్పుడు ప్రచారం, అపోహలు, అసత్య వార్తలకు కూడా మార్గం కల్పిస్తోంది. ఒక అసత్య సమాచారం క్షణాల్లో లక్షల మందికి చేరుతుంది. అది సమాజంలో ఉద్రిక్తతలకు, అపార్థాలకు దారి తీస్తుంది. తప్పుడు ప్రచారం కేవలం సమాచార లోపం కాదు; అది ప్రమాదం. ఆరోగ్య సంబంధిత అపోహలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చు. సామాజిక అంశాల్లో తప్పుడు వార్తలు విభేదాలను పెంచవచ్చు. అందుకే సమాచారాన్ని పంచుకునే ముందు నిజానిజాలను నిర్ధారించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వినడం మాత్రమే కాదు; పరిశీలించడం కూడా అవసరం.ద్వేష సందేశాలు మరో ప్రధాన సవాల్. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా దూషణలు, అవమానాలు, ద్వేష ప్రచారం సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి గౌరవంతో వ్యక్తం కావాలి. సంభాషణ వేదిక ద్వేషానికి మారితే ప్రజాస్వామ్య చర్చ బలహీనపడుతుంది. అందుకే డిజిటల్ సంస్కృతిలో మర్యాద, సహనం, పరస్పర గౌరవం అవసరం. యువత సామాజిక మాధ్యమాల ప్రధాన వినియోగదారులు. అందుకే డిజిటల్ బాధ్యతపై వారికి ప్రత్యేక అవగాహన అవసరం. విద్యాసంస్థలు డిజిటల్ నైతికత, గోప్యత పరిరక్షణ, సైబర్ భద్రతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు పిల్లలకు బాధ్యతాయుత వినియోగం గురించి మార్గనిర్దేశం చేయాలి. సమయం నియంత్రణ కూడా ముఖ్యం. సామాజిక మాధ్యమాలు ఉపయోగకరంగా ఉండాలి; ఆధారపడే అలవాటుగా మారకూడదు. సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. అది మన జీవన భాగమైంది. కానీ దాని వినియోగం సమతుల్యంగా ఉండాలి. గోప్యతను కాపాడుకోవడం, అపరిచిత లింకులు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండడం, ద్వేష ప్రచారాలకు దూరంగా ఉండడం. ఇవి బాధ్యతాయుత వినియోగానికి అవసరమైన చర్యలు. ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. స్వేచ్ఛకు పరిమితి ఉండాలి. మాటకు విలువ ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, సంచలనాల కంటే నిజం, వేగం కంటే బాధ్యత ముఖ్యం. డిజిటల్ ప్రపంచం మన చేతుల్లో ఉంది. దాన్ని సానుకూల మార్పుకు వేదికగా మలచడం మన బాధ్యత. మొత్తంగా సామాజిక మాధ్యమాలు సమాజాన్ని కలుపగలవు, విభజించగలవు కూడా. చైతన్యంతో వినియోగిస్తే అవి అభివృద్ధికి దోహదపడతాయి. బాధ్యత లేకపోతే అవే సమస్యలకు కారణమవుతాయి. అందుకే ఈ దినం మనకు గుర్తు చేస్తోంది. సాంకేతికత శక్తివంతమైనది, కానీ దానికి దిశనిచ్చేది మనమే. ద్వేష సందేశాలు మరో ప్రధాన సమస్య. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ద్వేషాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలు సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి పరస్పర గౌరవంతో వ్యక్తం కావాలి. సామాజిక మాధ్యమాలు చర్చలకు వేదికగా ఉండాలి; విభేదాలకు కాదు.బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. ఏమి పంచుకోవాలి? ఎలా స్పందించాలి? అన్న అంశాల్లో అవగాహన అవసరం. యువతలో ప్రత్యేకంగా డిజిటల్ చైతన్యం పెంపొందించాలి. విద్యాసంస్థలు డిజిటల్ బాధ్యతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు కూడా ఈ విషయంలో మార్గనిర్దేశం చేయాలి.సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దాన్ని సమతుల్యంగా వినియోగించడం సాధ్యం. సమయ నియంత్రణ, గోప్యత పరిరక్షణ, సంభాషణలో మర్యాద ఇవి డిజిటల్ ప్రపంచంలో పాటించాల్సిన నియమాలు. సామాజిక మాధ్యమాలు మంచి మార్పుకు వేదిక కావాలంటే బాధ్యతతో వ్యవహరించాలి.మొత్తంగా ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక అవగాహన సందేశం. స్వేచ్ఛకు పరిమితులు ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, అపోహల కంటే నిజం, సంచలనాల కంటే బాధ్యత ముఖ్యమని గుర్తు చేసే సందర్భమే ఈ దినం. చైతన్యంతో వినియోగిస్తేనే సాంకేతికత సమాజ పురోగతికి దోహదపడుతుంది. ద్వేష సందేశాలు మరో ప్రధాన సమస్య. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ద్వేషాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలు సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి పరస్పర గౌరవంతో వ్యక్తం కావాలి. సామాజిక మాధ్యమాలు చర్చలకు వేదికగా ఉండాలి; విభేదాలకు కాదు.బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. ఏమి పంచుకోవాలి? ఎలా స్పందించాలి? అన్న అంశాల్లో అవగాహన అవసరం. యువతలో ప్రత్యేకంగా డిజిటల్ చైతన్యం పెంపొందించాలి. విద్యాసంస్థలు డిజిటల్ బాధ్యతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు కూడా ఈ విషయంలో మార్గనిర్దేశం చేయాలి.సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దాన్ని సమతుల్యంగా వినియోగించడం సాధ్యం. సమయ నియంత్రణ, గోప్యత పరిరక్షణ, సంభాషణలో మర్యాద ఇవి డిజిటల్ ప్రపంచంలో పాటించాల్సిన నియమాలు. సామాజిక మాధ్యమాలు మంచి మార్పుకు వేదిక కావాలంటే బాధ్యతతో వ్యవహరించాలి.మొత్తంగా ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక అవగాహన సందేశం. స్వేచ్ఛకు పరిమితులు ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, అపోహల కంటే నిజం, సంచలనాల కంటే బాధ్యత ముఖ్యమని గుర్తు చేసే సందర్భమే ఈ దినం. చైతన్యంతో వినియోగిస్తేనే సాంకేతికత సమాజ పురోగతికి దోహదపడుతుంది.

మూసీ తీరంలో గాంధీ విగ్రహం... చర్చల ముసురులో ప్రభుత్వం

- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం ఏర్పాటు యోచన
- తుషార్ గాంధీ అభ్యంతరం... ప్రజాధన వినియోగంపై ప్రశ్నలు
- భూసేకరణ, పర్యావరణ అంశాలపై స్థానికుల ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 24(తరంగాలు ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం కొత్త చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం భారీ వ్యయంతో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మించి, అక్కడ గాంధేయవాద కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నిర్ణయం రాజకీయ, సామాజిక వర్గాల్లో విభిన్న అభిప్రాయాలకు కారణమైంది. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనపై గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహాల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సమర్థనీయం కాదని, ఆ నిధులను విద్య, వైద్య రంగాల అభివృద్ధికి వినియోగించడమే నిజమైన గాంధేయవాదమని అభిప్రాయపడ్డారు. విగ్రహాల సంస్కృతి పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, గాంధీ ఆశయాలను ప్రజల సంక్షేమంలో ప్రతిబింబించేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. తనకు వ్యక్తిగతంగా విగ్రహాల



ప్రతిష్ఠకు వ్యతిరేకమని పేర్కొంటూ నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు. మరోవైపు, ఈ ప్రాజెక్టు కోసం లంగర్ హౌస్ పరిసరాల్లో జరుగుతున్న భూసేకరణ స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. తమ నివాసాలు కోల్పోతామనే భయం, పర్యావరణ అనుమతులపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇది కేవలం పర్యాటక ప్రాజెక్టు కాదని, మూసీ నది ప్రక్షాళనలో భాగంగా నగర రూపురేఖలను మార్చే ప్రయత్నమని వివరిస్తోంది. సబర్మతి నది తీర అభివృద్ధి తరహాలో దీన్ని అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. గాంధీ వారసుల నుంచే అభ్యంతరాలు రావడం ఇప్పుడు ప్రభుత్వానికి సవాలుగా మారింది. ఒకవైపు వారసత్వ గౌరవం, మరోవైపు ప్రజాధన వినియోగంపై చర్చలు ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు భవిష్యత్ దిశపై ఆసక్తి నెలకొంది.

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ను కలిసి అభినందనలు తెలిపిన

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి

ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 24,(తరంగాలు): ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ డానియెల్ ని, నూతనంగా ఎన్నికైన ఇల్లందు పట్టణ మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర ని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి. మార్చ్ 5వ తేదీన హైదరాబాద్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి తనయుడు సూర్యవిక్రమాదిత్య వివాహవేడుకకు ఆహ్వానించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బియన్ గోపాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నం సత్యనారాయణ, గొడుగు వేణు, ఆనంద్,బి. రవి ఉన్నారు.

ఈనెల 28న హైదరాబాదులో

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 24, (తరంగాలు) తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో ఈనెల 28న హైదరాబాదులో భిక్షటన కార్యక్రమంతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు దిలీప్ కుమార్ తెలిపారు. ఇల్లందులో నిర్వహించిన సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు దిలీప్ కుమార్ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పట్టించుకోకపోవడంతో,ప్రజా ప్రభుత్వం వస్తే తమ కష్టాలు పోయి న్యాయం జరుగుతుందని ఆశించి ఐదు లక్షల మంది ఉద్యోగులు ప్రభుత్వానికి బాసటగా గెలిపించుకోవడం జరిగిందన్నారు. అయినా రెండున్నర సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం సైతం ఉద్యోగుల పట్ల వివక్ష చూపిస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు చెల్లిస్తామని చెప్పిన అమలు కావడం లేదని. ఆరు నెలలుగా కొన్ని శాఖలలో వేతనాలు రాక అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అజీం ఖాన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన

ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 24,(తరంగాలు) :అజీం ఖాన్ పార్థివ దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులర్పించారు.ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డుకు చెందిన అజీం ఖాన్ గుండెపోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహానికి వెళ్ళి అజీం ఖాన్ పార్థివ దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. వారి వెంట స్థానిక కౌన్సలర్ ఎండీ ఖుష్బూ మునావర్,మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,10వ వార్డు కౌన్సలర్ మెరుగు కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ సూర్యం,అజాం,దండుగుల శీవ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

కేసముద్రం ప్రతినిధి, ఫిబ్రవరి.24, తరంగాలు: కేసముద్రంమండలంలో నినారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్థానిక సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. నేరుగా కూలీలను కలిసి పనుల ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధి కల్పనకై జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారని వివరించారు. పని ప్రదేశాలలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారం గురించి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పందుల సురేష్ ఉన్నారు.

పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను

కఠినంగా శిక్షించాలి

హంతకులను 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలి
కేవిపిఎస్ నర్సింహులపేట మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 24, తరంగాలు :నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి, తుకారం రెడ్డి, మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8మంది హంతకులను 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని కేవిపిఎస్ నర్సింహులపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు అనంతరం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ మాట్లాడుతూ హంతకులందర్నీ 24 గంటల లోపు తక్షణమే అరెస్టు చేయాలని కేసు నమోదు చేయాలని అగ్రకుల పెత్తందారుల ఆగడాలు నశించాలని పెద్దపెట్టను నినాదాలు చేశారువారు మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రశీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే రజక యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించలేదన్నారు సీఎం సొంత జిల్లాలో ఈ ఘటన జరిగితే ముఖ్యమంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు తక్షణమే సీఎం నోరు విప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. గునిగంటి మోహన్ బానోత్ సర్వన్ నకిరకంటి స్వామి వెంకన్న ఎల్లయ్య తదితరులు పాలొగొన్నారు

చెత్తాచెదారంతో పేరుకపోయిన మార్గదర్శి కాలనీ

సమస్యను పరిష్కరించిన 8 వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 24, తరంగాలు ప్రతినిధి:కల్వకుర్తి మున్సిపాలిటీ 8 వార్డ్ మార్గదర్శి కాలనీ లో చెత్తాచెదారం పేరుకపోయి పాములకు నిలయంగా మారిందని విష సర్పాలు వస్తున్నాయని 8వ వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ ని కలిసి మార్గదర్శి కాలనీ ప్రజలు సమస్యను తీసుకెళ్లడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ వెంటనే స్పందించి జెసిబి ని పెట్టి చెత్తాచెదారం దగ్గరుండి తీయించడం జరిగింది.మార్గదర్శి కాలనీవాసులు మాట్లాడుతూ చెత్తాచెదారంతో తమ కాలనీ విశ్వసర్పాలకు నిలయంగా మారిందని ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించినందుకు మార్గదర్శి కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్య ఉన్న సమస్య వద్దకు వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని ఎనిమిదో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యతగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పక్కా గృహాలు కట్టించాలి

అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు ఎస్కే ఖాసిం

ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు : వెలుగుమట్ల బోధన్ కాలనీ గుడిసెలు కూల్చటాన్ని అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల పేదల గుడిసెల తొలగింపును వెంటనే నిలిపివేయాలని మంగళవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామం లో గత 12 సంవత్సరాలుగా భూదాన్ భూముల లో భూమిలేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూదాన్ భూములకు సంబంధించి హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ యంత్రాంగం, మంత్రులు ప్రోద్బలంతో మంగళవారం ఉదయం పేదల ఇండ్లను కూల్చి వేయడానికి వేల మంది పోలీసులు బలగాలను రంగంలోని కి దింపి అక్కడ నివసించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ జెసిబి లతో పేదలు వేసుకున్న ఇళ్లను నేలమట్టం చేశారు. అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను కవర్ చేయడానికి వెళుతున్న మీడియా విలేకరులను వెళ్లకుండా అడ్డుకోవడం అధికార పార్టీ నాయకుల నీతిమాలిన తనానికి నిదర్శనం.వాస్తవంగా ఈ భూమి భూదాన భూమి తెలుగు రాష్ట్రాలలో సుమారు 65 ఎకరాలు ఉన్నదని దీనికి ప్రత్యేకంగా ఒక ట్రస్టు పేరుతో పేదలకు ఉపయోగ పడుతుందని, ఇందులో భాగంగానే ఈ భూమిని 2013లో భూదాన భూమి యజమాన్యం పేదలకు మనిషికి 100 గజాలు భూమిని ఇచ్చారని, ఆనాటి నుంచి పేదలు ఈ భూమిలో ఇండ్ల స్థలాలు లేని పేదలు ఇండ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, ఈ భూమిలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని ఈనాడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రులు పెద్దవేత్తుగా పేదల ఇండ్లను ఖాళీ చేపిస్తున్నారని వెంటనే పేదలు వేసుకున్న ఇండ్లను ఆపు చేయాలని పేదలకు ప్రత్యామ్నాయ చూపించి పక్కా ఇండ్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.పేదల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఉన్నదని చెప్పి పేదలు ఇండ్లను కూల్చివేస్తారా! ప్రభుత్వం ఇండ్లు కూల్చడం ఏ చట్టంలో ఉందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేదల ఇండ్లను కూల్చి వేయడానికి ఈరోజు కంకణం కట్టుకుంది. ఇండ్లు లేని పేదలకు ఇంద్రమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పుడు వందలాది ఇండ్లను కూల్చడం ఏమిటని నిలదీశారు. ఇప్పటికైనా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి అక్కడ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని డిమాండ్ చేశారు. అలాగే ఖమ్మం జిల్లా వినోబా నగర్ గ్రామ ప్రజలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.
ఇండ్లుకుల్చడం వల్ల లక్షలాది రూపాయలు పేదలు నష్టపోయారు.వాళ్లు ఉపయోగించే మంచాలు, కంచాలు, వంట పాత్రలు, బట్టలు, టీవీలు, ఫ్రిజ్జులు ,మొత్తం కుటుంబ సామాగ్రిలు మొత్తం ధ్వంసం చేశారు. ప్రభుత్వం స్పందించి జరిగిన నష్టానికి ప్రభుత్వం వహించాలని నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి కూల్చిన ఇంటి స్థలంలోనే కొత్త వీళ్లను కట్టించాలి అఖిల భారత రైతు విలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం డిమాండ్ చేశారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 25 ఫిబ్రవరి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 24, తరంగాలు:మహబూబాబాద్ పట్టణ కేంద్రం తెలంగాణలో ఆదివాసీల గిరిజన సమ్మక్క సారక్క జాతర ఏ విధంగా నైతే జరుపుకుంటాము అదే తరహాలో శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతిని కూడా అంగరంగ వైభవంగా ఒక మహా జాతర లాగా నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారా లకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు సేవాలాల్ మహారాజ్ ఈ సమస్త జీవకోటికి మాతృరూపం తల్లిగా వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు సంత్ సేవాలాల్ మహరాజ్ హింస పాపమని మత్తు ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు ఆ తరుణంలో బంజారా లు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు ఆ క్రమంలో బ్రిటిష్ ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి అవునత్యం పెంపొందుతుందన్నారు అదేవిధంగా అనంతారంలో ఉన్నటువంటి ఈ యొక్క సంతు సేవాలాల్ మహరాజ్ గుడిని అతి త్వరలో ఈ యొక్క గుడి నిర్మాణానికి కృషి చేస్తానన్నా రు దీనిని గిరిజనుల అందరికీ అంకితం చేస్తానన్నారు అదేవిధంగా బంజారాలందరూ ఐక్యమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క తల్లి బంజారా బిడ్డకు ఈ మన యొక్క జాతిఖ్యాతిని వారికి వివరించాలని కోరారు మన బంజారా జాతిలో ఎంతోమంది ఒక మంచి స్థాయిలో ఉన్నారని వైఖ్యానించారు ఈ యొక్క కార్య క్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి వైస్ చైర్మన్ సోమయ్య జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి .దేశీ రామ్ నాయక్ ఉత్సవాల ప్రత్యేక అధికారి జి.మరియన్న తాసిల్దార్లు ఎంపీడీవోలు మహబూ బాబాద్ నియోజక వర్గంలోని బంజారా సోదరులు మహిళా మణులు గిరిజన నాయకులు అదేవిధంగా ప్రభుత్వ సంబంధిత ఆయా శాఖల అధికారులు నాయకులు పట్టణ అధ్యక్షులు పట్టణ కౌన్సిలర్లు నియోజకవర్గ సర్పంచులు ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు

లంబాడి హక్కుల పోరాట సమితి
రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్

కల్వకుర్తి ,ఫిబ్రవరి 24, తరంగాలు ప్రతినిధి:ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్.విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 10 నుండి 15 నిమిషాల ముందే చేరుకోవాలని మీకృషి,పట్టుదలఫలితం, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనండి,ప్రశ్నపత్రాన్ని శాంతంగా చదివి,సమయాన్ని సక్రమంగా వినియోగించండి.మీకు తెలిసిన విషయాలను ఆత్మవిశ్వాసంతో రాయండి.ఒత్తిడికిలోను కాకుండా,సానుకూల దృక్పథంతో ముందుకు సాగండి.మీ కృషికి తగిన ఫలితాలు రావాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను. మీభవిష్యత్తువిజయాలతో నిండిపోవాలని ఆశిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ అభినందనలు మరియు శుభాకాంక్షలు అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ తెలియజేశారు.

కళాకారిణి జలజక్క మరణం

కళారంగానికి తీరని లోటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి. 24, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా ఉద్యమగాయని రచయిత్రి జలజక్క అకాల మరణం కళా కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, క్యాన్సర్ మహమ్మారి అక్కను కభలించిందని, కళాకారుల కళ్ళల్లో తీవ్ర దుఃఖహాన్ని మిగిల్చిందని అన్నారు. పీడిత కళాకారుల మహిళల ప్రజల సమస్యలు ఏక్క డైతే వుంటాయో అక్కడ తను నిర్మోహమాటపు పోరాటం చేపట్టేది అణిచివేత ఉన్నచోట తన కలంతో పాట రాసి ధైర్యంగా గళం విప్పి పాడేది. ఎదిరించే తత్వమున్న మంచి భావజాలంగల జలజక్క తెలంగాణ సాంస్కృతిక సారథి లో ప్రధాన కార్యాలయంలో ఉంటూ కళాకారుల పక్షాన సమస్యలపై పోరాడేదని, రెడ్డి భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికి కళా కుటుంబాలే తన కుటుంబశీగా భావించేదని సమస్యల పట్ల పోరాడేదని, ఎ లోకాన ఉన్నా తన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా కోర్ట్ ఆవరణలో గల అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటానికి పూలతో అధికారులు, జిల్లా కళాకారులు ఘనంగా నివాళి లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి మరియు మెప్మా అధికారిని కళాకారులు కోమిరే వెంకన్న, గడ్డం రాజమౌళి, రవీందర్ గౌడ్, బండ వెంకన్న, ఐలేష్ కుమార్, భరత్, యుగేందర్, పరమేష్, ప్రవీణ్ కుమార్, బిక్షపతి, కవిత,అశ్విని, కీర్తి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా డోకూరి ప్రభాకర్ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 24, తరంగాలు ప్రతినిధి:తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొకురాల ప్రకాష్ గౌడ్ తండ్రి మొకురాల జంగయ్య మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకులద్వారాతెలుసుకున్న తల కొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వార మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి,మండల మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘు రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,వార్డ్ మెంబర్ రేణు రెడ్డి,వార్డ్ మెంబర్ శెట్టి రాజశేఖర్,బొడ్డే కిషన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పామ్ మధుసూదన్ రెడ్డి,మట్ట అంజయ్య,మాజీ వార్డ్ మెంబర్ ఏదుల మహేష్,పవన్ వాల్మీకి,తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య భౌతికయానికి నివాళులర్పించిన

మండల అధ్యక్షులు సిద్దెన రమేష్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, తరంగాలు: మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు.. మంగళవారం ఖాదర్ పెట్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కూస మల్లయ్య మరణించారు...విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులు కూస బాబు కుమార స్వామి లని పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్,అమీనాబాద్ గ్రామ సర్పంచ్ దార రంజిత్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,ఉప సర్పంచ్ బండి హరీష్ ,గ్రామ ఉప సర్పంచ్ చాపల మధుకర్,నాయకులు కూస వెంకట్ రెడ్డి, పెండ్లి ఐలయ్య ,మేడీద అశోక్ పెండ్లి రాజు, గూడ మల్లయ్య ,అమీనాబాద్ గ్రామ వార్డు సభ్యుడు మురహరి శంకర్ పెంతల రాజు,చెవ్వ యాదగిరి,పెండ్లి మల్లయ్య గూడ ఆజిరెడ్డి కూసా రవీందర్ కేషపాక మల్లయ్య గూడ రవీందర్ రాజు అరిగెల రాజ్ కుమార్ చెంచు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఏ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి. 24, తరంగాలు:తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా శాఖ కోశాధికారి నాగరాజు అధ్యక్షతన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమం జరిగింది.మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఐదు డిఏల పెండింగ్ బకాయిలు ఉండడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గృహ నిర్మాణ, అనారోగ్య, పిల్లల చదువుల విషయంలో ఆర్థిక నిర్ణయాలు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సీనియర్ ఉపాధ్యాయులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేవలం పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించబడతాయని సిపిఎస్ విధానం దేశవ్యాప్తంగా ఉద్యోగులను అభద్రతాభావంలోకి నెట్టిందని దేశవ్యాప్త ఉద్యమాలు, నిరసనలు మండల స్థాయి నుంచే ఇంకా తీవ్రతరం కావాలని ఉద్యోగులు దశల వారి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు,సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

కల్వకుర్తి. ఫిబ్రవరి 24 తరంగాలు ప్రతినిధిఆమనగల్ మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు నిర్వహించానున్న ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థులు పరీక్షకేంద్రని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానకి రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, 14వ వార్డు మోక్తాలు కౌన్సిలర్ వెంకయ్య,వారితో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ కలిసి ఎగ్జామ్ సెంటర్ ని పరిశీలించడం జరిగింది ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవద్దని మంచినీరు, విద్యార్థులకు బాత్రూంలు,అన్నిసౌకర్యాలుకల్పించాలని చైర్మన్ పత్య నాయక్ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ నాయక్, పూసల సత్యం, అలీమ్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకులు కుమార్ గౌడ్, ఫరీద్, నాజర్, తాళ్ల రవి, గుద్దేటి శివ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన చైర్ పర్సన్ సునీత

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి. 24, తరంగాలు: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధనసరి రెండవ వాడికి చెందిన నర్ర వీరేష్ సరిత కుమార్తె పూజిత నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి పూజితను కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునిత -వెంకన్న ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ ధరావత్ కిషోర్, ఏదో ఒకటి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, శ్రీను, వెంకన్న ,రాజు, అనిల్, శ్రీధర్, పాపారావు, అశోక్, అజిత్, మహిపాల్ ,శ్రీధర్, మహేష్, సుమన్ ,రాకేష్, సేవల్,తదితరులు పాల్గొన్నారు.